నీరు పోసిన చెట్టు
నిర్మూలమవుతుంది
పడినచెట్టు
ప్రబలానికొస్తాది
యుగము జగము
తల్లడిల్లుతాయిరా
చిత్తాటలాడేరు
శివపూజ మరచేరు
చింతగుంటాజోరు
లయ్యారురా!

మీసాలు లేనోడు
దేశాము లేలాడు
దేశమెల్లా ఒక్క
కరువు వచ్చిందిరా

తాటిచెట్టూ మీద
తాబేలు పుడతాది
తల్లక్రిందులకాల
మొచ్చిందిరా!

ఆరేళ్ళవానికి
మూడుండ్లవాడైన
అరువుచెప్పేకాల
మొచ్చిందిరా!

చేతికిచ్చిన రూక
ఎగవేసి దిగమ్రింగి
బాయాడి బాసలు
చేస్తారురా!

రాచూరుదగ్గరా

రాతిబసవడున్నాడు

రంకెలేసేకాల

మొస్తుందిరా!

ఈకాలమొచ్చింది

దురుకాలమొస్తుంది

దుష్టులకెల్లనూ

దుర్బుద్ధిపుడతాది

అత్తలకు నేలలు

కోడలకు మంచాలు

కొడుకు తల్లినికొట్టు

కాలమొస్తుందిరా

ఆలు చెప్పినమాట
అరటిపండౌతాది
తల్లిచెప్పినమాట
త్రాచుపామౌతాది!